

**బతుకమ్మసంబురాల్లో ఎమ్మెల్సీ కవిత సందడి**

*జాగృతి జగిత్యాల నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాలలో బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వయంగా బతుకమ్మను పేర్చారు. ఆ తరువాత వివేకానంద మినీస్టేడియంలో తోటి మహిళలతో కలిసి ఆడిపాడి సందడి చేశారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత తదితరులు పాల్గొన్నారు. – జగిత్యాల టౌన్/జగిత్యాల అర్బన్*

# ప్రేమ్‌సాగర్‌రావు ఆగడాలతో ఆత్మహత్యలే..

- **ఉద్యోగ్, దళిత్ బహుజన ప్లాట్ ఓనర్స్ ప్రధాన కార్యదర్శి గరిమెళ్ల గోపాల్‌రావు**

రవీంద్రభారతి,అక్టోబర్ 17: కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల నియోజకవర్గ అభ్యర్థి ప్రేమ్‌సాగర్‌రావు ఆగడాలతో తమకు ఆత్మహత్యలే శరణ్యమని ఉద్యోగ్ అండ్ దళిత్ బహుజన ప్లాట్ ఓనర్స్ సొసైటీ జనరల్ సెక్రటరీ గరిమెళ్ల గోపాల్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా కాప్రా మండలంలో 61.34 ఎకరాలలో ఉన్న తమ 706 ప్లాట్లను కబ్జాచేసి అందులోకి వెళ్లకుండా గూండాలతో కొట్టిస్తున్నాడని ఆరోపించారు. తాము కట్టుకున్న గోడలు, గదులను కూలగొట్టించారని తెలిపారు. తమకు ప్లాట్లను అప్పగించకపోతే తామందరం ప్లాట్ల వద్దే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. ప్రేమ్‌సాగర్‌రావు అరాచకాలు భరించలేక కొందరు ప్లాట్ల ఓనర్లు ఆత్మహత్య చేసుకొన్నారని, మరికొందరు చనిపోయారని పేర్కొన్నారు. ఈ విషయమై కాంగ్రెస్ అగ్రనేతలైన రాహుల్‌గాంధీ, ఖర్గేకు మెయిల్‌లో, రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌కు వినపత్రం సమర్పించినా పట్టించుకోలేదని చెప్పారు. ప్లాట్ల ఓనర్లందరూ మంచిర్యాలలో ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ అభ్యర్థి ప్రేమ్‌సాగర్‌రావును ఓడిస్తామని స్పష్టం చేశారు. త్వరలో సీఎం కేసీఆర్, కేటీఆర్, రాష్ట్ర గవర్నర్‌కు ఈ విషయంపై ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## ఆడబిడ్డలను అవమానించడం
# మన సంస్కృతా?

- **మీ ఇంటి ఆడబిడ్డను అంటే ఊరుకుంటారా?**
- **ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భావోద్వేగం**

హైదరాబాద్, అక్టోబర్ 17(నమస్తే తెలంగాణ): 'ఆడబిడ్డనైన నన్ను నిజామాబాద్ ఎంపీ అర్వింద్ అనే మాటలు మీ ఆడపిల్లలను అంటే మీకు సమ్మతమేనా? నేను రాజకీయాల్లో ఉన్నా కాబట్టి, సీఎం కేసీఆర్ బిడ్డను కాబట్టి నన్ను ఏది అన్నా ఒప్పుకొందామా? తెలంగాణలో ఇలాంటి రాజకీయాలను అనుమతిద్దామా?' అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర భావోద్వేగంతో తెలంగాణ ప్రజలను ప్రశ్నించారు. నిజామాబాద్‌లో తాను ఓడిపోయిన తర్వాత రాజకీయాల్లో గెలిచిన వారికి పనిచేసే అవకాశం ఇవ్వాలన్న ఉద్దేశంతో చాలా హుందాగా, మౌనంగా ఉంటూ కార్యక్రమాలు చేసుకుంటూ వెళ్తున్నానని చెప్పారు. తనపై ఎంపీగా గెలిచిన వ్యక్తి బాధ్యతను విస్మరించి ఇష్టం వచ్చినట్టు వ్యక్తిగతంగా అనేకసార్లు మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం సోషల్ మీడియా వేదికగా ఆమె తన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా జీవితంలో ఉన్న తాను ప్రజలకోసం ఏవైనా పనులు చేయకపోయినా, ప్రశ్నించినా సరే వాటికి సరైన రీతిలో సమాధానాలు చెప్పే ధైర్యం, శక్తి తనకు ఉన్నదని చెప్పారు. అలాంటిది 'నువ్వు చచ్చిపోతే 20 లక్షలు ఇస్తా.. మీ అన్న సచ్చిపోతే పది లక్షలు ఇస్తా.. మీ నాన్నా ఇట్లా అంటూ.. అది, ఇది అని అర్వింద్ మాట్లాడటం, ఇలాంటి భాషను ప్రయోగించడమే కాకుండా వ్యక్తిగతంగా దూషించడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి' అని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 'తెలంగాణ ఉద్యమం తీవ్రస్థాయిలో ఉన్నప్పుడు కూడా ఆంధ్రా పాలకులపై మనం ఇలాంటి అమర్యాదకరమైన మాటలు మాట్లాడలేదని, అప్పుడు కూడా అంశాలవారీగానే వారిని ప్రశ్నించాం' అని ఆమె గుర్తుచేశారు. అలాంటి మర్యాదకరమైన రాజకీయాలనే ఇప్పుడు కూడా తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని చెప్పారు. ఒక వ్యక్తిని టార్గెట్ చేసి అసభ్యకరంగా వ్యవహరించే రాజకీయాలను ప్రోత్సహించవద్దని తెలంగాణ ప్రజలను కోరారు.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు





తారకరామ 70 ఎ/సి - కాచిగూడ
11.15,2.15,6.00,9.00

GLOBAL CINEMAS LLP




హరిహర క.మం. ఎ/సి - జమ్మికుంట

యస్2 - వరంగల్, వెంకటరామ - నేరేడ్‌చర్ల, వెంకటరమణ - మక్తల్, శ్రీనివాస - ఆమన్‌గల్, శ్రీనివాస - కడ్తాల్, సత్యలక్ష్మి - అచ్చంపేట్, శ్రీదేవి - కొత్తకోట, వెంకటరమణ - తల్లాడ, వెంకటేశ్వర - తూప్రాన్, శివం - సారపాక, శ్రీనివాస - నర్సాపూర్

PRK FILMS- 9154578901

విజయ దశమి శుభాకాంక్షలతో... MASS MAHARAJ RAVI TEJA NATINCHINA HIGH VOLTAGE ACTION ENTERTAINER

ఈనెల 20న బ్రహ్మాండమైన విడుదల




అన్ని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును

సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

శాంతి - నారాయణగూడ | అర్జున్ - కూకట్‌పల్లి | మెగా - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్

ఏఎంబి - గచ్చిబౌలి | లక్ష్మీ కళ - మూసాపేట్ | ఏఏఏ - అమీర్‌పేట్ | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్

రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ | రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ | రంగ 70 ఎ/సి - జీడిమెట్ల

తాళ్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ | వైజయంతి ఎ/సి - నాచారం | విజేత 70 ఎ/సి - బోరబండ

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ | రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్

వెంకటరమణ పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ | శ్రీరమణ 35 ఎ/సి - అంబర్‌పేట్ | శ్రీలక్ష్మీకళామందిర్ - అల్వాల్

సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం | జగదాంబ 70 ఎ/సి - ఘట్‌కేసర్

శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం | లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్

అంజలి ఎ/సి - సికింద్రాబాద్ | అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్ | వెంకటసాయి ఎ/సి - కీసర

GLOBAL CINEMAS LLP

MAD ENTERTAINER OF THE YEAR 2వ వారం




సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND